థియేటర్ అనుభూతి ఎప్పటికీ పదిలమే ప్రియాంక చోప్రా


8 లో..

తెలుగు దినపత్రిక
RNI APTEL/1999/00110
కబురు
KABURU TELUGU DAILY

ఇదండీ..కబురు..



సంపుటి : 23 సంచిక : 19 | శుక్రవారం జనవరి 3 2025 | ఎడిటర్: శివకుమార్ గౌడ్ | పేజీలు 8 | వెల-5



## బీసీలను అన్యాయం చేసి గొంతు కోసిండ్రు.. బీఆర్ఎస్‌పై మహేష్ గౌడ్ ఫైర్

కబురు,హైదరాబాద్ జనవరి 2:

మిగతాది 2లో

# చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభోత్సవం తేదీ ఖరారు



కబురు,హైదరాబాద్ జనవరి 2:
చర్లపల్లి రైల్వే టెర్మినల ప్రారంభోత్సవం తేదీ ఖరారైంది. జనవరి 6వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్‌గా రైల్వే టెర్మినల్‌ను ప్రారంభించనున్నారు. రూ.413 కోట్లతో ఏర్పాటు చేసిన చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను గతేడాది డిసెంబర్ 28 ప్రారంభించేందుకు దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఏర్పాట్లు చేశారు. అయితే మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి చెందడంతో కార్యక్రమం వాయిదా పడింది.





## 'రైతు భరోసా'పై కమిటీల పేరుతో కాలయాపన - మహేశ్వర్‌రెడ్డి

హైదరాబాద్:
కౌలు రైతులు, రైతులకు రైతు భరోసా ఇవ్వకుండా కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్నారని భాజపా పక్షనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. హైదరాబాద్‌లోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

2లో..

# 14నుంచే రైతుభరోసా పంపిణీ

- రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించే యోచన
- అసలు సిసలు సాగుదారులకే సాయం
- కేబినెట్ సబ్ కమిటీలో మరోమారు చర్చ

కబురు,హైదరాబాద్ జనవరి 2:

రైతు భరోసాపై చర్చించిన కేబినేట్ సబ్‌కమిటీ ఇక సాగురైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని నిర్ణయించింది. మంత్రివర్గానికి చేయాల్సిన సిఫార్సులపై చర్చించేందుకు మంత్రివర్గ ఉపసంఘం గురువారం సమావేశమై పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. సాగు చేసే రైతులందరికీ రైతు భరోసా ఇవ్వాలని నిర్ణయించింది. రైతు భరోసాకు ఐటీ చెల్లింపు, భూమి పరిమితి పెట్టవద్దని కమిటీ అభిప్రాయపడింది. రైతుల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని సబ్ కమిటీ నిర్ణయించింది. అధికారుల సర్వే, శాటిలైట్ మ్యాపింగ్ ద్వారా సాగు భూములు గుర్తించనున్నారు. జనవరి 5 నుంచి 7 వరకు దరఖాస్తులు తీసుకునే అవకాశముంది. సంక్రాంతి తర్వాత రైతు భరోసాను చెల్లిస్తామన్న ప్రభుత్వం.. నాలుగో తేదీన జరిగే మంత్రివర్గ సమావేశంలో దీనిపై తుది నిర్ణయం తీసుకోనుంది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఛైర్మన్‌గా, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌బాబులు సభ్యులుగా ఏర్పాటైన ఉపసంఘం ఇప్పటికే పలు దఫాలుగా సమావేశమై చర్చించింది. రైతు భరోసా పంపిణీపై కీలక అప్‌డేట్ వచ్చింది. ఈ పథకం అమలు విధి విధానాల కోసం ఏర్పాటు




చేసిన క్యాబినెట్ సబ్ కమిటీ.. గురువారం నాడు కీలక సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో రైతు భరోసాకు సంబంధించి మంత్రివర్గ సభ్యులు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రైతు భరోసా ఎవరికి ఇవ్వాలి.. ఎంతమేర భూమికి ఇవ్వాలి.. ఈ పథకానికి సంబంధించిన నిధులు రైతుల ఖాతాల్లో ఎప్పటి నుంచి జమ చేయాలి.. అనే అంశాలపై సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగింది. క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో పంట పండించే ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలని చర్చించారు. అలాగే.. రైతు భరోసా కోసం రైతుల నుంచి అప్లికేషన్స్ తీసుకోవాలని నిర్ణయించారు. జనవరి 5వ తేదీ నుంచి 7వ తేదీ వరకు దరఖాస్తులు తీసుకోవాలని నిర్ణయించారు. అయితే, ఈ తేదీలను ఇంకా ఖరారు చేయలేదు. ఇక జనవరి 14వ తేదీన సంక్రాంతి పర్వదినం సందర్భంగా.. రైతుల ఖాతాల్లో రైతు భరోసా పథకం నిధులు జమ చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది.

# మహా కుంభమేళాకు ప్రయాగ్‌రాజ్ ముస్తాబు



కబురు,న్యూఢిల్లీ, జనవరి 2:
జనవరి 13 నుంచి ప్రారంభమయ్యే మహా కుంభమేళాకు ఉత్తరప్రదేశ్‌లోని గంగ, యమున, సరస్వతి (అంతర్వాహిని) నదుల సంగమ ప్రదేశం ప్రయాగ్‌రాజ్ ముస్తాబవుతోంది. మహా కుంభమేళాకు తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది. అయితే, ఈ కుంభమేళాకు బాంబు బెదిరింపులు రావడం ప్రస్తుతం కలకలం రేపుతోంది. ఓ ఎక్స్ యూజర్ ఈ బెదిరింపులకు పాల్పడ్డాడు. మతపరమైన ఈ కార్యక్రమానికి హాజరయ్యే కనీసం 1,000 మందిని లక్ష్యంగా చేసుకొని బెదిరింపులకు పాల్పడ్డాడు.

2లో..



## రైతు భరోసాపై షరతులా..?

## సీఎం రేవంత్‌రెడ్డిపై ఎమ్మెల్సీ కవిత ఫైర్

కబురు,హైదరాబాద్ జనవరి 2:
రైతు భరోసా పథకానికి షరతులు, నిబంధనలు విధిస్తూ సీఎం రేవంత్ రెడ్డి అన్నదాతకు సున్నం పెట్టే ప్రయత్నం చేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వంకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు భరోసా పథకం అమలుకు నిబంధనలను పెట్టడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. రైతులకు షరతులు విధించడమేంటని ప్రశ్నించారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న ప్రభుత్వాన్ని అడుక్కోవాలా అని నిలదీశారు. ఎటువంటి నిబంధనలను విధించకుండా బేషతరుగా రైతులందరికీ రైతు భరోసా నిధులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. గురువారం నాడు తన నివాసంలో జరిగిన బోధన్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తల సమావేశం జరిగింది.

మిగతాది 2లో

# అర్జున అవార్డుకు ఎంపికైన తెలుగు రాష్ట్రాల క్రీడాకారులు

కబురు,హైదరాబాద్ జనవరి 2:



మిగతాది 2లో

# సంపాదకీయం

## మణిపూర్ చల్లారుతుందా?



ఇరవై నెలల నుంచి మహోగ్రంగా మండుతున్న మణిపూర్‌లో తొలిసారి ఒక చల్లని సాంత్వన వాక్యం వినబడింది. రాష్ట్రంలో ఇంతవరకూ జరిగిన హింసాకాండకు క్షమాపణ కోరుతున్నానని నూతన సంవత్సర ఆగమనవేళ ముఖ్యమంత్రి ఎన్.బీరేన్ సింగ్ ప్రకటించారు. అనుకోనిది చోటు చేసుకున్నప్పుడు క్షమాపణ కోరటంవల్ల వెంటనే అంతా చక్కబడుతుందని అనుకోనవసరం లేదు. కానీ నేరగాళ్లపై చర్య తీసుకుంటారన్న విశ్వాసం కలిగినప్పుడు బాధిత పక్షంలో ప్రతీకార వాంఛ సన్నగిల్లుతుంది.వారిని రెచ్చగొట్టి పబ్బం గడుపుకోవాలనుకునేవారి ఆటలు సాగవు. కానీ ఇన్నాళ్లుగా మణిపూర్‌లో జరిగింది వేరు. 2023 మే నెలలో ఘర్షణలు రాజుకున్నప్పుడు బీరేన్ సింగ్ చాలా నిర్లక్ష్యంగా వ్యవహరించారు. రెండు ప్రధాన తెగలు మొయితీ–కుకీలు ఘర్షణ పడుతున్నారన్న సంగతిని గుర్తించటానికే నిరాకరించారు. 'ఇదంతా కుకీ ఉగ్రవాదులకూ, భద్రతా దళాలకూ సాగు తున్న ఘర్షణ' అంటూ భాష్యం చెప్పారు. మొయితీకి చెందిన నేతగా కుకీల తీరుపై ఎలాంటి అభి ప్రాయాలైనా, అభ్యంతరాలైనా ఆయనకు ఉండొచ్చు. కానీ సీఎం హోదాలో అలా మాట్లాడరాదన్న సంగతిని బీరేన్ గ్రహించలేకపోయారు. ఆ వెంటనే రక్షణ దళాల చీఫ్ (సీడీఎస్) జనరల్ అనిల్ చౌహాన్ ముఖ్యమంత్రి ప్రకటనను తోసిపుచ్చారు. అవి స్పష్టంగా తెగల ఘర్షణలేనని చెప్పారు. మణిపూర్ హింసకు ఇంతవరకూ 260 మంది బలి కాగా, 60,000 మంది ఇప్పటికీ రక్షణ శిబిరాల్లో తలదాచుకుంటున్నారు. రాష్ట్రం రెండు తెగలమధ్యా చీలిపోయింది. ఒకరి ప్రాంతాల్లోకి మరొకరు వెళ్లే పరిస్థితి లేదు.రెండు రోజుల క్రితం కేంద్ర హోంశాఖ విడుదల చేసిన నివేదిక గమనిస్తే మణిపూర్ ఎంత అధ్వాన్నంగా ఉన్నదో తెలుస్తుంది. అక్కడ మొయితీ, కుకీ, జోమీ తెగల పరస్పర ఘర్షణలవల్ల హింసాకాండ రాజుకుందనీ, మిలిటెంట్ల ప్రాబల్యం పెరిగిందనీ నివేదిక సారాంశం. మొత్తంగా ఈశాన్య ప్రాంతంలో అశాంతికి 77 శాతం మణిపూర్ పరిణామాలే కారణమని తెలిపింది. మొయితీ తెగను కూడా ఎస్టీ జాబితాలో చేర్చాలంటూ మణిపూర్ హైకోర్టు ఇచ్చిన తీర్పు ఈ సమస్యకు మూల కారణం. 2023 మే 3న ఆ తీర్పును వ్యతిరేకిస్తూ మణిపూర్‌లోని ఆల్ ట్రైబల్స్ స్టూడెంట్స్ యూని యన్ నిర్వహించిన ర్యాలీపై మొయితీల దాడి, దానికి ప్రతిగా కుకీలు రెచ్చిపోవటం పరిస్థితిని దిగజార్చింది. చివరకు మహిళలపై గుంపులు దాడిచేసి వారిని వివస్త్రలను చేయటం, నగ్నంగా ఊరే గించి అత్యాచారాలకు తెగబడటం యధేచ్ఛగా సాగాయి. ఇక గృహదహనాలు, ఇతర ఆస్తుల ధ్వంసం వంటివి సరేసరి.పోలీస్ స్టేషన్లపై, సాయుధ రిజర్వ్ బెటాలియన్ స్థావరాలపై దాడులకు దిగి వేలాది తుపాకులు, రాకెట్ లాంచర్లు, లక్షల తూటాలు అపహరించారు. వేలాదిమంది కొంపా గోడూ వదిలి చెట్టుకొకరు పుట్టకొకరయ్యారు. ఆఖరికి ఇవి మత ఘర్షణలుగా కూడా పరిణమించాయి. వాస్తవానికి ఒక తెగవారంతా ఒకే మతంవారని చెప్పటానికి వీల్లేదు. అయితే కుకీల్లో అత్య ధికులు క్రైస్తవులుకాగా, హిందువులు కూడా ఉంటారు.మొయితీల్లో కూడా క్రైస్తవ మతాన్ని అనుస రించేవారున్నా వారి సంఖ్య తక్కువ. అత్యధికులు హిందువులు. ఈ పరస్పర వైషమ్యాల పర్యవ సానంగా చర్చిలను ధ్వంసం చేసిన ఉదంతాలు చాలానే ఉన్నాయి. నూతన సంవత్సర వేళ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకూ, ప్రధాని నరేంద్ర మోదీకీ సమర్పించిన వినతిపత్రంలో 2023 నుంచి ఇంత వరకూ మణిపూర్‌లో 360 చర్చిలను ధ్వంసం చేశారని 400 మంది సీనియర్ క్రిస్టియన్ నాయకులు తెలియజేశారు. క్రైస్తవులపై దాడులు జరిగిన ఉదంతాలు 720 ఉన్నాయని వారంటున్నారు.ఘర్షణలు అడపా దడపా ఇప్పటికీ కొనసాగుతూనే ఉన్నాయి. అపహరించిన ఆయుధాలు అప్ప గించమని పోలీసులు చేసిన వినతి పెద్దగా పనిచేయలేదు. ఇప్పటికీ మొయితీ, కుకీ తెగలవద్ద కుప్ప లుగా ఆయుధాలున్నాయి. ఇందులో అపహరించిన వాటితోపాటు పొరుగునున్న మయన్మార్‌నుంచి వచ్చిపడుతున్న ఆయుధాలున్నాయని పోలీసులు చెబుతున్నారు. మణిపూర్‌తో పాటు ఇతర ఈశాన్య రాష్ట్రాలు ఎంతో వైవిధ్యభరితమైనవి. అక్కడ 400కు పైగా తెగలున్నాయి. భిన్న సంస్కృతులు, విశ్వాసాలకు చెందిన వీరంతా కొన్ని మినహాయింపులతో శతాబ్దాలుగా కలిసిమెలిసి ఉంటున్నారు. అయితే పరిమిత వనరులను ఇంతమందితో పంచుకోవాల్సి రావటంవల్ల అందరిలోనూ భయాందోళనలున్నాయి. ఇది సాయుధ బృందాలకు ఊపిరిపోస్తోంది. తమకు స్వయం పాలిత ప్రాంతాలు కావాలన్న డిమాండ్ బయల్దేరుతోంది. ఈ నేపథ్యంలో అక్కడ ఎంతో జాగ్రత్తగా అడుగు లేయాల్సి వుండగా ఇన్నాళ్లూ మణిపూర్ నిర్లక్ష్యానికి గురైంది. ఇప్పుడు బీరేన్ సింగ్ ప్రకటన తర్వాతైనా వాస్తవాల ఆధారంగా నిర్దిష్ట చర్యలు ప్రారంభం కావాలి. సమస్య బయల్దేరినప్పుడు కిందిస్థాయిలో తగిన చర్యలు తీసుకోవటంలో విఫలమైనప్పుడే అవి పెరిగి పెద్దవై పరిష్కారానికి అసాధ్యంగా పరిణమిస్తాయని అమెరికా మాజీ రక్షణమంత్రి రాబర్ట్ గేట్స్ ఒక సందర్భంలో అంటారు. మొన్న జూన్‌లో ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భాగవత్ కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే సమస్య ఉగ్రరూపం దాల్చిందని చెప్పిన సంగతి మరిచిపోరాదు.బాధిత పక్షాలకు భరోసా కల్పించే విధంగా అడుగులేస్తే, ఉపాధి కల్పనకు నడుం బిగిస్తే క్రమేపీ అంతా సర్దుకుంటుంది. ఏ తెగ హక్కులకూ భంగం కలగనీయబోమని, మారణకాండ కారకులను కఠినంగా శిక్షిస్తామని సంకేతాలు పంపితే ఉద్రిక్తతల ఉపశమనానికి ఆ వాగ్దానాలు తోడ్పడతాయి. రాజకీయ పక్షాలు సైతం ఈ సమయంలో బాధ్యతాయుతంగా మెలగాలి.

# రైతు భరోసాపై షరతులా..?

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ రైతు భరోసా పథకానికి కూడా దరఖాస్తులను స్వీకరించాలని ప్రభుత్వం నిర్ణయించడం దారుణమని అన్నారు. ఇప్పటికే ప్రజా పాలన దరఖాస్తుల పేరిట ప్రభుత్వం దరఖాస్తులను స్వీకరించిన విషయాన్ని గుర్తు చేసిన ఎమ్మెల్సీ కవిత ఇంకెన్ని దరఖాస్తులు తీసుకుంటారని ప్రశ్నించారు. రైతులను వ్యవసాయం చేసుకోనిస్తారా లేదా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటూ తిప్పలు పెడుతారా అని ప్రభుత్వాన్ని నిలదీశారు. కేసీఆర్ రైతాంగాన్ని కడుపులో పెట్టుకొని కాపాడుకున్నారని, కానీ ఈ కాంగ్రెస్ నాయకులు రైతాంగాన్ని కుదేలు చేస్తున్నారని అన్నారు. రైతు భరోసాకు షరతులు, నిబంధనలు పెట్టి పెట్టుబడి సాయాన్ని ఎగవేసే ప్రయత్నం చేస్తున్నారని ఎండగట్టారు. రైతు సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా గాలికొదిలేసిందని అన్నారు. కాగా, కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేక ఏర్పడిందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయమని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. ఏడాది పాలనలోనే కాంగ్రెస్ పార్టీ తీవ్ర వ్యతిరేకత మూటగట్టుకుందని తెలిపారు. ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు అన్యాయం చేస్తున్నదని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయలేక కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి చేతులెత్తేశారని, దాంతో ప్రజలు ఆ పార్టీ నాయకులపై గుర్రుగా ఉన్నారని తెలిపారు. మహిళలకు నెలకు రూ 2500 ఇస్తామని, 18 ఏళ్లు నిండిన ఆడబిడ్డలకు స్కూటీలు ఇస్తామని, కళ్యాణ లక్ష్మీ కింద తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ పార్టీ నమ్మించి మోసం చేసిందని ధ్వజమెత్తారు. రుణమాఫీ పేరిట రైతులను మోసం చేసిన సీఎం రేవంత్ రెడ్డి ఇప్పుడు రైతు భరోసాకు షరతులు విధించే ప్రయత్నిస్తూ దగా చేస్తున్నారని చెప్పారు. హామీల అమలుపై ప్రతీ ఒక్కరు గళమెత్తాల్సిన అవసరం ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టాలని కార్యకర్తలకు మార్గనిర్దేశం చేశారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు లేవనెత్తి ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని అన్నారు. ముఖ్యంగా గతంలో కేసీఆర్ అమలు చేసిన పథకాలు, కార్యక్రమాల వల్ల కలిగిన ప్రయోజనాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని వివరించారు. త్వరలో స్థానిక సంస్థలు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కలసికట్టుగా నడవాలని సూచించారు. కేసీఆర్, తాము అండగా ఉంటామని, స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని అన్నారు. ఈ సమావేశంలో బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ సతీమణి అయేషా ఫాతిమా, నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ గుప్తా, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీలను అన్యాయం చేసి గొంతు కోసిండ్రు..

## బీఆర్ఎస్‌పై మహేష్ గౌడ్ ఫైర్

మొదటిపేజీ తరువాయి

**హైదరాబాద్:**

కవిత రాజకీయంగా తన ఉనికిని కాపాడుకోవడం కోసం బీసీలపై కపట ప్రేమను ప్రదర్శిస్తోందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. బీఆర్ఎస్ పాలనలో బీసీలను అడుగడుగున అణగదొక్కి.. ఇప్పుడు బీసీ జపం చేయడం దెయ్యాలు వేదాలు వల్లించిన్నట్లుగా ఉందని విమర్శించారు. బీసీ ధర్నా చేయాలని నిర్ణయించిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బీసీలకు బీఆర్ఎస్‌పాలనలో చేసిన అన్యాయాలపై సమాధానం చెప్పిన తర్వాత, ధర్నా చేయాలన్నారు. ఈ మేరకు పలు ప్రశ్నలతో ఒక ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. కవిత బీసీల పేరిట కపట నాటకం మొదలు పెట్టారని విమర్శించారు. పదేండ్లు బీసీలను పట్టించుకోకుండా.. ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తోందని ఫైర్‌అయ్యాడు. 'బీసీలకు అన్యాయం చేసి గొంతు కోసింది బీఆర్ఎస్‌పార్టీ. లిక్కర్‌స్కాంలో మరకంటించుకున్న కవిత దాన్ని పోగొట్టుకోవడానికి బీసీ డ్రామా చేస్తుంది. ఫస్ట్‌బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులుగా బీసీ నేతకు అవకాశం ఇవ్వండి.. తర్వాత ధర్నా చేయాలి.కాంగ్రెస్ బీసీలకు పెద్దపీట వేస్తుందనడానికి నిదర్శనం నాకు పీసీసీ చీఫ్‌గా పదవి ఇచ్చింది. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం బీసీ సంక్షేమం కోసం అనేక చర్యలు తీసుకుంటున్నం. వారికి మరింత ప్రయోజనకరంగా ఉండేలా సలహాలు, సూచనలు ఇవ్వాల్సింది పోయి ధర్నా చేపట్టడం దురదృష్టకరం. బీసీల అభివృద్ధి కోసం పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన చర్యలు, ప్రస్తుతం ఏడాది కాంగ్రెస్ ప్రజా పాలనలో చేపట్టిన చర్యలపై కవిత బహిరంగ చర్చకు సిద్ధమా' అని పీసీసీ చీఫ్ సవాల్ చేశారు.

# మహా కుంభమేళాకు ప్రయాగ్‌రాజ్ ముస్తాబు

మొదటిపేజీ తరువాయి

వెంటనే అప్రమత్తమైన యూపీ పోలీసులు సదరు ఎక్స్ యూజర్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ మేరకు దర్యాప్తు చేపట్టారు. కాగా, మహా కుంభమేళాకు ప్రయాగ్‌రాజ్ సిద్ధమవుతోంది. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకూ 45 రోజుల పాటు నిర్వహించనున్న ఈ ఉత్సవానికి పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కుంభమేళాలో 45 కోట్లమంది భక్తులు పాల్గొని గంగాస్నానం ఆచరించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో యూపీ ప్రభుత్వం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తోంది. దీనిలో పాల్గొనే భక్తుల సౌకర్యం కోసం 1,60,000 టెంట్లు, 1,50,000 మరుగుదొడ్లను ఏర్పాటు చేస్తున్నారు. 15,000 మంది పారిశుద్ధ్య కార్మికులు పని చేస్తారు. 1,250 కిలోమీటర్ల పైప్‌లైనును సిద్ధం చేస్తున్నారు. 67 వేల ఎల్‌ఈడీ లైట్లు, 2 వేల సోలార్ లైట్లు, 3 లక్షల మొక్కలు ఏర్పాటవుతున్నాయి. కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత కెమెరాలు, ఆర్ఎఫ్ఐడీ రిస్ట్‌బ్యాండ్స్, యాప్ ట్రాకింగ్‌లతో భక్తులను లెక్కిస్తారు.

# 'రైతు భరోసా'పై కమిటీల పేరుతో కాలయాపన

మొదటిపేజీ తరువాయి

"రైతు కూలీలకు రూ.12 వేలు ఇస్తామన్నారు. గతేడాది డిసెంబరు 28 నాటికే ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఎందుకు ఇవ్వలేదు రైతులను ఆదుకునే చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు రైతు కూలీలకు ఆర్థిక భరోసా దక్కకుండా అడ్డుకుంటున్నదెవరుబడ్జెట్‌లో కేటాయింపులు చేశారు కానీ, ఇప్పటివరకు ఇవ్వలేదు. 15 లక్షల మంది రైతు కూలీలకు రూ.900 కోట్లు ఇస్తున్నామని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రకటించినా ఇప్పటికీ ఇవ్వలేదు. రైతు భరోసాపై సబ్ కమిటీ వేసి 5 నెలలు గడచినా.. విధివిధానాలు ఖరారు చేయలేదు. ఈ నెల 4న జరిగే కేబినెట్ భేటీలో రైతు భరోసాపై తుది నిర్ణయం తీసుకోవాలని భాజపా డిమాండ్ చేస్తోంది" అని మహేశ్వర్‌రెడ్డి తెలిపారు.

# అర్జున అవార్డుకు ఎంపికైన తెలుగు రాష్ట్రాల క్రీడాకారులు

మొదటిపేజీ తరువాయి

**హైదరాబాద్:**

జాతీయ క్రీడా పురస్కారాలను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. నలుగురికి భారత అత్యున్నత క్రీడా పురస్కారమైన మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న, 32 అర్జున అవార్డులు, 5 ద్రోణాచార్య అవార్డులను కేంద్రం ప్రకటించింది. అర్జున పురస్కారాలు దక్కించుకున్నవారిలో 17మంది పారా అథ్లెట్స్ ఉండటం విశేషం. అర్జున అవార్డులు అందుకున్న వారిలో తెలుగు రాష్ట్రాలకు చెందిన ఇద్దరు క్రీడాకారులు ఉన్నారు. విశాఖకు చెందిన రన్నర్ జ్యోతి యర్రాజీ, వరంగల్ జిల్లాకు చెందిన పారా అథ్లెట్ జీవాంజి దీప్తి ఎంపికయ్యారు.

# చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభోత్సవం తేదీ ఖరారు

మొదటిపేజీ తరువాయి

మాజీ ప్రధాని మృతి కారణంగా వారం రోజులపాటు కేంద్ర ప్రభుత్వం సంతాప దినాలు ప్రకటించింది. ఈ మేరకు కార్యక్రమం వాయిదా పడింది. అయితే తాజాగా జనవరి 6వ తేదీన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు అశ్వినీ వైష్ణవ్, కిషన్ రెడ్డి నేరుగా పాల్గొనగా.. ప్రధాని మోదీ మాత్రం వర్చువల్‌గా హాజరై రైల్వే టెర్మినల్‌ను ప్రారంభిస్తారు. అయితే రెండు నెలల్లో మొత్తం నాలుగు సార్లు టెర్మినల్ ప్రారంభోత్సవం వాయిదా పడడం రైల్వే వర్గాలను తీవ్రంగా నిరాశపరిచింది. మరో కొత్త తేదీ ప్రకటించడంతో ఈసారైనా ఎలాంటి అవాంతరాలూ లేకుండా కార్యక్రమం జరగాలని రైల్వే అధికారులు, తెలంగాణ వాసులు కోరుకుంటున్నారు. జనవరి 6న చర్లపల్లి టెర్మినల్ ప్రారంభమైతే సుమారు 50 వేల మంది ప్రయాణికులకు మోక్షం లభిస్తుంది. గంటల తరబడి ట్రాఫిక్ సమస్య నుంచి వారికి విముక్తి కలుగుతుంది. చర్లపల్లి వద్ద ప్రస్తుతం 26 రైళ్లు ఆగుతుండగా.. ఈ టెర్మినల్ అందుబాటులోకి వస్తే ప్రతి రోజూ 50 రైళ్లు రాకపోకలు సాగిస్తాయి. దీంతో వేగంగా గమ్య స్థానాలకు వెళ్లే అవకాశం ఉంటుంది. రైల్వే అధికారులు ప్రస్తుతం ఇక్కడ 2 ఎంఎంటీఎస్ ప్లాట్‌ఫాంలతో కలిపి మ్మొత్తం 9 ప్లాట్‌ఫాంలు, 6 ఎస్కలేటర్లు, 2 ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలు ఏర్పాటు చేశారు. అలాగే ప్రయాణికుల కోసం ఉచిత వైఫై సౌకర్యం కల్పించేందుకు ప్రణాళికలు రచించారు. వెయిటింగ్ ఏసీ, నాన్ ఏసీ హాల్స్, ఫుడ్ కోర్టులు, రెస్టారెంట్లు, రిజర్వేషన్ కౌంటర్లు, టికెట్ కౌంటర్లు వంటివి సైతం సిద్ధం చేశారు. ఇది ప్రారంభమైతే హైదరాబాద్, సికింద్రాబాద్, కాచిగూడ రైల్వేస్టేషన్లపై ప్రయాణికుల భారం తగ్గనుంది.

# నేడు ఈడీ ముందుకు హాజరుకానున్న అరవింద్‌కుమార్

**హైదరాబాద్, జనవరి 2 :**

రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫార్ములా ఈ రేసింగ్ కేసులో విచారణకు రావాల్సిందిగా మాజీ మంత్రి కేటీఆర్, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి, ఐఏఎస్ అధికారు అరవింద్ కుమార్‌కు ఈడీ నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా శుక్రవారం ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌ను ఈడీ ముందు విచారణకు హాజరుకావాల్సి ఉంది. అయితే విచారణకు సంబంధించి ఈడీకి ఐఏఎస్ అధికారి తాజాగా లేఖ రాశారు. రేపు విచారణకు హాజరుకాలేనని లేఖలో అరవింద్ కుమార్ పేర్కొన్నారు. విచారణకు హాజరయ్యేందుకు కొంత సమయం ఇవ్వాలని ఐఏఎస్ అధికారి కోరారు. మరి అరవింద్ కుమార్ లేఖపై ఈడీ ఏ విధంగా స్పందిస్తుందో చూడాలి. మరోవైపు ఇదే కేసులో హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి ఈరోజు ఈడీ ముందు విచారణకు హాజరుకావాల్సి ఉంది. అయితే ఈడీ విచారణకు ఆయన డుమ్మా కొట్టారు. ఫార్ములా ఈ రేస్ కేసును దర్యాప్తు జరుపుతున్న జాయింట్ డైరెక్టర్‌కు బీఎల్ఎన్ రెడ్డి మెయిల్ చేశారు. విచారణకు రావడానికి తనకు మరింత సమయం కావాలని ఆయన కోరారు. బీఎల్ఎన్ రెడ్డి మెయిల్‌కు ఈడీ అధికారులు సానుకూలంగా స్పందించారు. తిరిగి ఎప్పుడు విచారణకు రావాలో తెలుపుతామని బీఎల్ఎన్ రెడ్డికి ఈడీ అధికారులు చెప్పారు. మరోవైపు ఈనెల 7న హాజరుకావాల్సిందిగా మాజీ మంత్రి కేటీఆర్‌కు కూడా ఈడీ అధికారులు నోటీసులు జారీ చేశారు. అయితే బీఎల్ఎన్ రెడ్డి, ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ విచారణకు డుమ్మా కొట్టిన నేపథ్యంలో మరి కేటీఆర్ కూడా విచారణకు హాజరవుతారా లేదా అనేది సస్పెన్స్‌గా మారింది. కాగా.. ఫార్ములా ఈ రేసింగ్ కేసులో అవకతవకలు జరిగాయని.. భారీగా నిధుల మళ్లింపు జరిగిందని నిర్ధారించిన ఏసీబీ ముగ్గురిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఏ1గా కేటీఆర్, ఏ2గా ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, ఏ3గా బీఎల్ఎన్ రెడ్డిని చేర్చుతూ ఏసీబీ కేసు ఫైల్ చేసింది. ఏసీబీ కేసు నమోదు చేయడంపై కేటీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. ఏసీబీ కేసును కొట్టివేయాల్సిందిగా హైకోర్టులో క్వాష్ పిటిషన్ వేయగా.. న్యాయస్థానంలో కేటీఆర్‌కు ఊరట లభించింది.

## బాన్సువాడ కోర్టు ఏజీపీగా పదవి బాధ్యతలు స్వీకరించిన లక్ష్మీనారాయణ మూర్తి

కబురు న్యూస్ బాన్సువాడ జనవరి 2



బాన్సువాడ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు అసిస్టెంట్ ప్రభుత్వ న్యాయవాదిగా లక్ష్మీనారాయణమూర్తి గురువారం కోర్టు జడ్జి టిఎస్పి భార్గవి సమక్షంలో పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో ప్రభుత్వ న్యాయవాదిగా నియామకానికి కృషి చేసిన వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కోర్టు న్యాయవాదులు ఏజీపీగా నియమకమైన లక్ష్మీనారాయణ మూర్తికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు రమాకాంత్, దత్తాత్రేయ, ఖలీల్, మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ సప్లై హమాలీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి.. దుబాస్ రాములు




కబురు న్యూస్ బాన్సువాడ జనవరి 2

సివిల్ సప్లై అమాలీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ బాన్సువాడ లో అమాలి వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం రెండో రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు దుబాస్ రాములు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సివిల్ సప్లై హమాలీలకు పెంచిన రేట్ల జీవోను వెంటనే విడుదల చేయాలని, హమాలీలకు 10 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించి, మహిళ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేసి పని భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భూమయ్య, చిన్న సాయిలు, పు సాయిలు ,గంపల సాయిలు, రేంజర్ల హన్మండ్లు,, భూధవ్వ హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

## తపస్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎంఈఓ

కబురు న్యూస్ మహమ్మద్ నగర్, జనవరి 2




మహమ్మద్ నగర్ మండల కేంద్రంలో తపస్ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ను గురువారం మండల విద్యాశాఖ అధికారి అమర్ సింగ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూనేకర్ సంతోష్, మండల అధ్యక్షులు కిష్టయ్య, సాయిలు, వీరేందర్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన...




కబురు న్యూస్,బోధన్ జనవరి 02..

జాతీయ రహదారి మాసోత్సవాలలో భాగంగా బోధన్ పట్టణంలోని లయోల పాఠశాలలో రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గురువారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో బోధన్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు తప్పకుండా ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని సూచించారు. ట్రిపుల్ రైడింగ్ చేయరాదన్నారు. తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. హెల్మెట్ తప్పక ధరించాలన్నారు. సంవత్సరానికి 6లక్షల మంది రోడ్డు ప్రమాదంలో మరణిస్తున్నారని ఇది చాలా భాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ వెంకటనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బాన్సువాడలో జోరుగా ప్రైవేట్ అంబులెన్స్ దందా...

**– రోగులను నిలువునా దోచేస్తున్న అంబులెన్స్, ప్రైవేటు ఆసుపత్రి మాఫియా**

కబురు న్యూస్ బాన్సువాడ, జనవరి 2



రోగుల బలహీనతను ఆసరా చేసుకుని అంబులెన్స్, ప్రైవేటు ఆసుపత్రుల మాఫియా రోగులను జలగల పట్టిపీడిస్తూ తమ జేబులను నింపుకుంటున్నారు. బాన్సువాడ ప్రభుత్వ ఆసుపత్రికి నిత్యం వందలాదిమంది రోగులు చికిత్స నిమిత్తం వస్తుండడంతో, చుట్టుపక్క ప్రాంతాలలో ఎక్కడచిన్న ప్రమాదం జరిగిన బాధితులు ఆస్పత్రికి వెళ్తే చాలు బెల్లం చుట్టూ ఈగలు వాలినట్లు ప్రైవేటు అంబులెన్సులు రోగి చుట్టూ గుంపులుగా చేరి రోగిని నిజాంబాద్ తరలించేందుకు పోటాపోటీగా డ్రైవర్లు రోగి బంధువులను తమ వాహనాలలో ఎక్కించుకొని ప్రవేటి ఆసుపత్రుల యాజమాన్యం ఇచ్చే కమిషన్లకు కక్కుర్తి పడి మానవత్వాన్ని మంటగల్పుతున్నారు. ప్రైవేటు ఆసుపత్రిలో రోగి చేరిన వెంటనే అంబులెన్స్ వారికి కమిషన్లు మిట్ట చెబుతూ ప్రైవేటు ఆసుపత్రి యాజమాన్యం రోగి జేబులకు చిల్లులు పెడుతూ తమ వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరుకాయలుగా మార్చుకుంటున్నారు. బాన్సువాడ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రైవేటు అంబులెన్స్ యదేచ్ఛగా అక్కడే తిష్ట వేస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి అధికారులు మాత్రం ఎటువంటి చర్యలు చేపట్టకపోవడంతో ప్రైవేట్ అంబులెన్స్ వాహనాల డ్రైవర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. బాన్సువాడలో ప్రైవేటు అంబులెన్సులు సుమారు 20 వాహనాలకు పైగా ఉండడంతో వాహనాల యజమానులు ప్రైవేటు ఆసుపత్రి నిర్వాహకులతో క్షణక్షణం వారితో టచ్ లో ఉంటూ తమ వ్యాపారాన్ని తమకు అనుకూలంగా మలుచుకుంటున్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి సంబంధించిన అంబులెన్స్ వాహనాలు ఉన్నప్పటికీ ప్రైవేటు అంబులెన్స్ వాహనాదారులు ప్రమాదంలో గాయపడిన వారిపై మానవత్వం చూపకుండా వ్యవహరిస్తున్నడంతో ప్రజలు అంబులెన్స్ వాహన డ్రైవర్ల వాదులాటను చూసి ముక్కున వేలు వేసుకుంటున్నారు. గతంలో బాన్సువాడ సర్కిల్ ఇన్స్పెక్టర్గా విధులు నిర్వహించిన మహేందర్ రెడ్డి అంబులెన్స్ వాహనాల మధ్య ఎలాంటి గొడవలు జరగకుండా ఉండేందుకు క్రమ సంఖ్యలో వాహనాలు వెళ్లే విధంగా ఏర్పాటు చేయగా ఆయన బదిలీపై వెళ్లిపోగా బదిలీపై వచ్చిన అధికారులు పట్టించుకోకపోవడంతో మళ్లీ అంబులెన్స్ వాహనాల మధ్య గొడవలు జరుగుతున్నాయి. ప్రభుత్వ ఆసుపత్రి సంబంధిత అధికారులు రోగులను తరలించేందుకు ప్రభుత్వ అంబులెన్స్ లోనే తరలించే విధంగా చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత ప్రభుత్వ ఆసుపత్రి అధికారులు ఆస్పత్రి ఆవరణలో ప్రైవేటు అంబులెన్సులు నిలపకుండా చర్యలు చేపట్టాలన్నారు.

## ఎస్సీ వర్గీకరణ చేపట్టవద్దు... మాల మహానాడు నాయకులు..



కబురు న్యూస్,బోధన్ జనవరి 02..

ఎస్సీ వర్గీకరణ చేపట్టవద్దని మాల మహానాడు నాయకులు కోరారు. గురువారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల విచారణ కమిషన్, ఏక సభ్య కమిషన్ న్యాయమూర్తి జస్టిస్ షామిమ్ అక్తర్ కు వినతి పత్రం అందజేశారు. ఆగస్ట్ 1న సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణపై ఇచ్చిన తీర్పు రాజ్యాంగంలో 341 ఆర్టికల్ ప్రకారం లేదని, ఎస్సీ వర్గీకరణ చెయ్యవద్దని అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి నీరడి రవి, బోధన్ డివిజన్ ఉపాధ్యక్షులు కారం స్వామి తదితరులు ఉన్నారు.

## ఆటో ను ఢీ కొన్న కారు... పలువురికి గాయాలు...

కబురు న్యూస్,బోధన్ జనవరి 02..

ఆటోను కారు ఢీ కొన్న ఘటన బోధన్ మండలంలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. రూరల్ ఎస్ఐ మచ్చేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం వర్ని మండలంలోని లక్ష్మాపూర్ గ్రామం నుండి బోధన్ వైపుకు వస్తున్న క్రమంలో భవానిపేట్ గ్రామం వద్ద ఆటోను వెనుక నుండి కారు అతివేగంతో ఢీ కొట్టడంతో ఆటోలో ఉన్న పలువురికి తీవ్ర గాయ్యాలయ్యాయి. అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ ప్రమాదానికి కారణమైన కారు డ్రైవర్ పై చర్యలు తీసుకోవాలని క్షతగాత్రుల బంధువులు గురువారం రూరల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు రూరల్ ఎస్ఐ పేర్కొన్నారు. ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## బ్రాహ్మణ సేవా సమాజ్ క్యాలెండర్ ఆవిష్కరణ...

కబురు న్యూస్, బోధన్ జనవరి 02..



బోధన్ బ్రాహ్మణ సేవా సమాజ్ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. బోధన్ పట్టణ బ్రాహ్మణ సేవా సమాజ్ ఆంగ్ల నూతన సంవత్సర క్యాలెండర్ ను పట్టణంలోని ఏసీపీ కార్యాలయంలో బోధన్ ఏసీపీ శ్రీనివాస్, పట్టణ సీఐ వెంకట నారాయణ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సమాజ్ అధ్యక్షులు ప్రవీణ్ మహారాజ్, ప్రధాన కార్యదర్శి వైద్య ఉమానంద్, కోశాధికారి అయినం పూడి చక్రవర్తి, కృష్ణమోహన్, వైద్య మనోజ్ కుమార్, చీఫ్ అడ్వైజర్ రామారావు, ఆర్గనైజర్ సెక్రెటరీ మదన్ రావు, అశోక్ రావు కులకర్ణి, వినోద్ పట్వారి, యోగి రాజు వైద్య పాల్గొన్నారు.

## కోర్టు జడ్జికి శుభాకాంక్షలు తెలియజేసిన న్యాయవాదులు



కబురు న్యూస్ బాన్సువాడ, జనవరి 2

బాన్సువాడ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో గురువారం కోర్టు న్యాయవాదులు జడ్జి టీఎస్పీ భార్గవిని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు, ప్రభుత్వ న్యాయవాది మహదేవ్ లక్ష్మీనారాయణమూర్తి, న్యాయవాదులు రమాకాంత్, దత్తాత్రేయ, ఖలీల్, మొగులయ్య న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు

## పుష్కర ఘాట్ ను పరిశీలించిన డీసీపీ బస్వారెడ్డి...



కబురు న్యూస్, బోధన్ జనవరి 02..



నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలం కందకుర్తి గ్రామంలోని గోదావరి నది పుష్కర ఘాట్ ను అడిషనల్ డీసీపీ బసవ రెడ్డి పరిశీలించారు. గురువారం బోధన్ ఎసిపి శ్రీనివాస్ తో డీసీపీ బస్వారెడ్డి కందకుర్తిలో శివాలయాన్ని సందర్శించారు. ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేపట్టి పుష్కర ఘాట్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు అడిషనల్ డీసీపీ బస్వారెడ్డి, ఎసిపి శ్రీనివాస్ లకు శాలువాతో సత్కరించారు.

## మొబైల్ ఫోన్ల రికవరీ...

కబురు న్యూస్,బోధన్ జనవరి 02..

బోధన్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను సిఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి రికవరీ చేయడం జరిగిందని పట్టణ సీఐ వెంకట నారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా రికవరీ చేసిన 15 మైబైల్ ఫోన్లను గురువారం పట్టణ ఠాణాలో భాదితులకు అందించినట్లు సీఐ తెలిపారు.



# బోధనలో విద్యుత్ ఉద్యోగుల మెగా రక్తదాన శిబిరం

కబురు న్యూస్,బోధన్ జనవరి 02..
బోధన్ డివిజన్లోని విద్యుత్ ఉద్యోగుల మెగా రక్తదాన శిబిరాన్ని అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్ జడ్జ్ రవికుమార్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా ఎస్ ఈ ఈ ఆపరేషన్ ఆర్.రవీందర్, అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి రవికుమార్ లు మాట్లాడుతూ ఇలాంటి మహత్తర కార్యక్రమమైన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని రక్తదానం అంటే మరొకరికి ప్రాణదానం ఇలాంటి కార్యక్రమాన్ని విద్యుత్ ఉద్యోగులు ఏర్పాటు చేసినందుకు అభినందించారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఆర్.రవీందర్ మాట్లాడుతూ రెడ్ క్రాస్ తలసీమియా బాధితులకు అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఈ



రక్తదాన శిబిరాన్ని విద్యుత్ ఉద్యోగులు తలసీమియా బాధితుల కోసం ఏర్పాటు చేయడం హర్షించదగ్గదన్నారు. ఏ ఒక్కరు రక్తం లేకుండా బాధపడకూడదని, అని మంచి ఉద్దేశంతోనే ఈ రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని విద్యుత్ ఉద్యోగులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా 34వసారి రక్తదానం చేస్తున్న ఏఈ నాయిని కృష్ణ ను అభినందించారు. డి ఈ ఎండి ముక్తార్, ఏఈ నాయిని కృష్ణ , ఏఏఓ శివాజీ గణేష్ ముందుగా రక్తదానం చేశారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ బుస్సా ఆంజనేయులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏడి ఈ తోట రాజశేఖర్, బోధన్ డివిజన్ చైర్మన్ బసవేశ్వర రావు , ఏడీ ఈ లు నగేష్ కుమార్ ,ప్రభాకర్, విద్యుత్ ఉద్యోగుల నాయకులు హైమద్ పాషా, పెంటయ్య చారి, నాయని కృష్ణ, కళ్యాణ్ ,సాయిబాబా, రమాదేవి, రెడ్ క్రాస్ ప్రతినిధులు కరిపే రవీందర్ ,వై శ్రీనివాసరావు, సూర్యనారాయణ, ఏ ఇ లు, సబ్ జూనియర్లు, ఫోర్ మెన్లు, లైన్మెన్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈరోజు రక్తదాన శిబిరంలో 65 మంది రక్తదానం చేశారని పేర్కొన్నారు.

## సావిత్రిబాయి జయంతిని అధికారికంగా నిర్వహించడం పట్ల హర్షం

– బీసీటీయూ జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్...

**కబురు న్యూస్,నిజామాబాద్, జనవరి 02 :**
సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడాన్ని స్వాగతిస్తున్నట్లు బీసీటీయూ జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు.గత పది సంవత్సరాలుగా సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని బీసిటీయూ పక్షాన డిమాండ్ చేస్తూ వస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సావిత్రి బాయి పూలే జయంతి కార్యక్రమంను మొట్ట మొదటగా మొదలు



పెట్టింది నిజామాబాద్ బీసీటీయూ అని గుర్తు చేశారు. సావిత్రి బాయి పూలే గురించి ప్రతి ఒక్కరికి తెలియజేయాలనే ఉద్దేశం తో ఆమె పేరు పైన గత పది సంవత్సరాలుగా మహిళా ఉద్యోగ ఉపాధ్యాయినులకు పురస్కారాలు ఇస్తున్నమన్నామని ఇప్పటికి ప్రభుత్వం గుర్తించినందుకు చాలా సంతోషిస్తున్నామని ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## సీనియర్ జాతీయస్థాయి బాస్కెట్బాల్ టోర్నీకి ఉదయ్




**కబురు న్యూస్,నిజామాబాద్ స్పోర్ట్స్,జనవరి 02 :**

సీనియర్ జాతీయస్థాయి బాస్కెట్బాల్ టోర్నీకి జిల్లా కు చెందిన ఉదయ్ ఎంపికైనట్లు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కార్యనిర్వాహక కార్యదర్శి రాజేందర్ రెడ్డి,రఘునందన్ రెడ్డి, బొబ్బిలి నరేష్ లు ఒక ప్రకటనలో తెలిపారు.రాస సాయిలు రాణించినట్లు జాతీయ స్థాయిలో సైతం రానించి రాష్ట్రా జట్టును ప్రథమ స్థానంలో నిలపాలని వారు ఆకాంక్షించారు.ఈనెల 5 నుంచి భవనగర్ లో జరగబోయే జాతీయస్థాయి సీనియర్స్ బాస్కెట్బాల్ టోర్నీకి తెలంగాణ జట్టు తరఫున ఉదయ్ ప్రాతినిధ్యం వహించనున్నట్లు కార్య నిర్వాహక కార్యదర్శి బొబ్బిలి నరేష్ తెలిపారు.ఈ ఎంపిక పట్ల నిఖిల్ శరత్ సృజన్ పవన్ సీనియర్ క్రీడాకారులు ఇతర సంఘాల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

## శబరిమల అన్నదానానికి ఇందూర్ అయ్యప్పల సహకారం ఎంతో అద్భుతం



**కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్, జనవరి 02 :**

భాగ్యనగర్ అయ్యప్ప సేవ సమితి ఇందూర్ నగర శాఖ ఆధ్వర్యంలో శబరిమలలో నిర్వహించే అన్నదానానికి సంబందించిన సామాగ్రి వాహనం నాందేవాడ ఛత్రపతి హనుమాన్ ఆలయం నుండి శబరికి



బయలుదేరుతున్న వాహనాన్ని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు,భాగ్యనగర్ అయ్యప్ప సేవ సమితి ఆధ్వర్యంలో శబరిమల నిలకల్ ప్రాంతంలో జనవరి 7తేదీ నుండి 14తేదీ వరకు నిర్వహించే మహాఅన్నదాన కార్యక్రమానికి ఇందూర్ నగర శాఖ ఆధ్వర్యంలో 101 క్వింటాల బియ్యం,పప్పుదినుసులు,నూనేమొత్తం దాదాపు 9 లక్షల విలువైన వంట సామాగ్రి వాహనాన్ని శబరికి పంపడం జరిగిందన్నారు.దేశ వ్యాప్తంగా శబరిమలకు విచేస్తున్న అయ్యప్పస్వాములకు సేవ చేసుకునే అవకాశం దొరకడం ఇందూర్ స్వాములకు దక్కిన గొప్ప అవకాశంగా భావిస్తున్నామన్నారు.అయ్యప్ప ఆశీర్వాదం దేశ ప్రజలందరి పైన ఉండాలని ప్రజలందరు సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని భారతదేశం ఉన్నత లక్ష్యాలను సాధించి ప్రపంచంలో అగ్రగామిగా నిలిచేవిదంగా అయ్యప్ప ఆశీర్వాదం ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆగమయ్య గురుస్వామి,గంగరత్నం గురుస్వామి,రవిస్వామి,పార్శి రాజు స్వామి,శ్రీనివాస్ స్వామి,తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి కేరాఫ్ గా నిజామాబాద్ ను నిలిపిన ఘనత కవితక్కకే దక్కుతుంది

– మాజీ నూడ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి...

**కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్,జనవరి 02 :**

బిఆర్ఎస్ ప్రభుత్వం సంవత్సరం క్రితమే కేటాయించిన నిధులను విడుదలను నిలుపుధల చేసి ఇపుడు సంవత్సరం తరువాత మేమే నిధులను తీసుకువచ్చాము అంటూ కాంగ్రెస్ నాయకులు గొప్పలు చెప్పుకోవడం సిగ్గు చేటని మాజీ నూడ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి ఒక ప్రకటనలో విమర్శలు చేశారు.కాంగ్రెస్ నాయకులు కొందరు మీడియాతో మాట్లాడుతూ కవితక్క తాను ఎంపీగా ఉన్న సమయంలో అభివృద్ధి జరుగలేదని అన్న దానికి కౌంటర్ ఇచ్చారు.కల్వకుంట్ల కవిత తాను ఎంపీగా ఉన్న సమయంలో నిజామాబాద్ అర్బన్ కు 100 కోట్ల రూపాయలు అభివృద్ధి కార్యక్రమాలకు ఇప్పించారు. నిజామాబాద్ జిల్లా రైల్వే లైన్ కోసం 2014-19 సంవత్సరాలలో 178 కిమీ లైన్ కోసం పెద్దపల్లి,కరీంనగర్,నిజామాబాద్ ప్రాజెక్ట్ లైన్ కోసం 500 కోట్లు తీసుకురవడం జరిగింది.అదనంగా 85 కోట్లు ఎలక్ట్రిక్ లైన్ కోసం కేటాయించడం జరిగింది.అదేవిధంగా మన్మాడ్ టూ డోన్ ఎలక్ట్రిక్ లైన్ కోసం ప్రతి పాధనలు పెట్టడం జరిగిందన్నారు.మిషన్



కాకతీయ ద్వారా 841 ట్యాంకులకు 348 కోట్ల బడ్జెట్తో లక్ష ఎకరాల స్థిరీకరణ జరిగింది.269 కోట్ల బడ్జెట్తో 47 చెక్ డ్యామ్లు నిర్మించబడ్డాయి.149 కోట్ల 2 లక్షల ఎకరాల ఆయకట్టును సిద్ధం చేసి నిజాంసాగర్ కెనాల్ ఆధునీకరణ పనులు చేపట్టారు. గుత్ప,అలీసాగర్,చౌట్పల్లి హనుమంతరెడ్డి లిఫ్ట్ పనులకు 75 కోట్లు కేటాయించారు. మునిపల్లి,ఫతేపూర్,చిట్టాపూర్,సుబ్బిరియాల్ తదితర లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు మొత్తం 149 కోట్లు వచ్చాయి. శ్రీరాంసాగర్ పునరుజీవన పథకానికి 2000 కోట్ల,వేల్పూర్ మండలం పడకల్ గ్రామంలో స్పైస్ పార్క్ ఏర్పాటుకు 42 కోట్లు కేటాయించగా ఐటీ ఏర్పాటుకు 50 కోట్లు కేటాయించి నిర్మించి అందులో ఉద్యోగాలు కూడ కల్పించారని పేర్కొన్నారు.మాధవ నగర్ రైల్వే ఓవర్ బ్రిడ్జి లైన్ నిర్మాణానికి కవితక్క గారి చొరవతో 63 కోట్ల రూపాయల నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. నిజామాబాద్ నగరం లో గల రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణానికి కవితక్క చొరవతో 21 కోట్ల గత 10 సంవత్సరాలలో నిజామాబాద్ నగరంలో గల రోడ్లు,డివైడర్లు,సెంట్రల్ లైటింగ్,గ్రీన్ పార్క్ లు,రఘునాథ ఆలయం చెరువు,ఐటి హబ్,వైకుంఠ దామాలు,మున్సిపల్ రీనుయేషన్ తదితర అభివృద్ధి 100ల కోట్ల రూపాయలు తీసుకువచ్చి అభివృద్ధి కార్యక్రమాలు చేసి బిఆర్ఎస్ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. సంవత్సరం క్రితమే నిజామాబాద్ నగరం లో గల 60 డివిజన్లకు గాను డివిజన్ కు 1 కోటి రూపాయలు చొప్పున మొత్తంగా 60 కోట్ల రూపాయలు అభివృద్ధి కోసం కేటాయించడం కాంగ్రెస్ నాయకులు గుర్తించలేదన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని సర్వమత ప్రార్థనలు

**కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్,జనవరి 02 :**

తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ జిల్లాలోని సమగ్ర శిక్షలో వివిధ విభాగాలలో పనిచేస్తున్న ఉద్యోగులందరూ చేస్తున్న నిరసన దీక్షలు నేటితో 27వ రోజుకు చేరుకున్నాయి.తమ సమస్యలు ప్రభుత్వం దృష్టికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళేందుకుగాను వినూత్నమైన రీతిలో నిరసనలు తెలుపుచున్నారు. దీనిలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి మనసును మార్చి సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధకరణ చేసేలా చూడాలని సర్వమత ప్రార్థనలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో హిందూ వేద పండితులు గణపతి అశోక్ శర్మ మరియు ముస్లిం మత పెద్ద షాజాద్ మరియు క్రైస్తవ మత పెద్ద పాస్టర్ రూబెన్




పాల్గొని తమ తమ మతాల కనుగుణంగా పూజలు చేసి ఉద్యోగులందర్నీ క్రమబద్ధీకరించేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి సమగ్ర శిక్ష ఉద్యోగుల మీదికి మళ్లించాలని కోరడం జరిగింది.ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కే.రాజు మాట్లాడుతూ తక్షణమే ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. సంఘీభావం తెలియజేయడానికి నల్ల నవీన్ ఏబీవీపీ జిల్లా కన్వీనర్ శివకుమార్ ప్రవీణ్ శశి గౌడ్ బాలకృష్ణ దుర్గా దాస్ అమృత్చారి డిటిహెచ్ జిల్లా అధ్యక్షులు బాలయ్య



నాయకులు ఈశ్వర్ మాల మహానాడు నాయకులు మోహన్ సంఘీభావం తెలియజేశారు.ఈ యొక్క కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి భూపెందర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్, మహిళా అధ్యక్షురాలు గంగామని కోశాధికారి ప్రసాద్ గారు మరియు సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం నాయకులు రాజు విద్యాసాగర్ లక్ష్మణ్ యూసుఫ్ అలీ గంగాధర్ స్వర్ణకుమారి ప్రకాష్ సంతోష్ రాణి స్వప్న రాధా హిమబిందు ప్రసాద్ సురేందర్ అంబదాస్ రావు

## జిల్లా జడ్జికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బార్ అసోసియేషన్

**కబురు న్యూస్,నిజామాబాద్ లీగల్, జనవరి 02 :**
భూతకాలాన్ని,వర్తమాన కాలంతో సరిచూసుకుని భవిష్యత్ కాలంతో కలిసి నడవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల అన్నారు. నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగ న్ మోహన్ గౌడ్, ఉపాధ్యక్షులు రాజు,ప్రధాన కార్యదర్శి వసంత్ రావు,కార్యదర్శి సురేష్ దొన్పాల్, కోశాధికారి దీపక్ లు గురువారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునిత కుంచాలకు నూతన సంవత్సరం శుభాకాంక్ష లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జీ మాట్లాడుతూ,మూడేళ్ళ పదవి కాలంలో నిజామాబాద్ బార్ అసోసియేషన్ సభ్యుల సహాయ,సహకారాలు



మరువలేనివని తెలిపారు.బార్ అండ్ బెంచ్ మద్య నెలకొన్న తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటు నూతన సంవత్సరాధితో పయనిద్దామని ఆమె అన్నారు. బార్ అండ్ బెంచ్ నెలకొల్పిన సంప్రదాయాలను కొనసాగిస్తామని బార్ అధ్యక్షుడు జగన్ పేర్కొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ అంశంపై ఏకసభ్య కమిషన్ బహిరంగ విచారణ

**– సమగ్ర నివేదిక సమర్పిస్తామని జస్టిస్ డాక్టర్ షమీమ్ అక్తర్ వెల్లడి...**

**కబురు న్యూస్,నిజామాబాద్ కలెక్టరేట్,జనవరి 02 :**





షెడ్యూల్డ్ కులాల్లో ఉపవర్గీకరణపై వివరణాత్మక అధ్యయనం కోసం రాష్ట్ర ప్రభుత్వంచే నియమించబడిన హైకోర్టు మాజీ న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ తో కూడిన ఏక సభ్య కమిషన్ గురువారం నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం(కలెక్టరేట్)లో బహిరంగ విచారణ నిర్వహించారు. నిజామాబాద్ ఉమ్మడి జిల్లాకు చెందిన షెడ్యూల్డ్



కులాల ప్రజాప్రతినిధులు, గెజిటెడ్, నాన్ గెజిటెడ్ ఉద్యోగులు,ఉపాధ్యాయులు, వైద్యులు,న్యాయవాదులు, షెడ్యూల్డు కుల సంఘాల నాయకులు, వివిధ వర్గాల వారి నుండి వినతులు స్వీకరించి,వర్గీకరణపై అభిప్రాయాలను



తెలుసుకున్నారు.మాలలు,మాదిగలు,జంగములు,చిందులు,బేడ బుడగ జంగములు,బైండ్ల,మంగులతో పాటు వివిధ వర్గాల ప్రతినిధులు హాజరై తమ అభిప్రాయాలను తెలియపరుస్తూ విజ్ఞాపనలు అందజేశారు. బుడగ జంగాలు,బైండ్ల,చిందులు తదితరులు తాము కొనసాగుతున్న వృత్తులు బహిర్గతం అయ్యేలా,సంప్రదాయ వేషధారణతో తరలివచ్చి కమిషన్ కు తమ స్థితిగతులను తెలియజేశారు.సామాజిక-ఆర్థిక వెనుకబాటు కారణంగా విద్య,ఉద్యోగాలు తదితర రంగాలలో ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి ప్రస్తావిస్తూ పలువురు వర్గీకరణ ఆవశ్యకతను నొక్కి చెప్పగా, వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని,వర్గీకరణ పేరుతో ఎస్సీలను విభజించడం సబబు కాదని మరికొందరు కమిషన్ కు తమ అభిప్రాయాలను వెల్లడించారు.బహిరంగ విచారణ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ నేతృత్వంలో జిల్లా యంత్రాంగం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది.అభిప్రాయాలు వెల్లడించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించారు.ఈ సందర్భంగా ఏకసభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ మాట్లాడుతూ,ఎస్సీ వర్గీకరణ అంశంపై అన్ని వర్గాల వారి అభిప్రాయాలను తెలుసుకుని,క్షేత్రస్థాయి పరిస్థితులను అధ్యయనం చేసేందుకు ప్రభుత్వం ఏకసభ్య కమిషన్ ను ఏర్పాటు చేసిందన్నారు.ఈ మేరకు కమిషన్ ఇప్పటివరకు నిజామాబాద్ ఉమ్మడి జిల్లాను కలుపుకుని 9 జిల్లాలలో తన పర్యటనను పూర్తి చేసుకుందని,అందరి అభిప్రాయాలను సేకరించామని తెలిపారు.వర్గీకరణ అంశంతో పాటు సామాజిక స్థితిగతులకు సంబంధించి షెడ్యూల్డ్ కులాలకు చెందిన అన్ని వర్గాల వారు ఎలాంటి ఒత్తిడి లేకుండా నిర్భయంగా కమిషన్ కు తమ అభిప్రాయాలను వెల్లడించవచ్చని జస్టిస్ డాక్టర్ షమీమ్ అక్తర్ సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అన్ని ఉమ్మడి జిల్లాలలో పర్యటించి,అందరి అభిప్రాయాలను సేకరించిన మీదట ప్రభుత్వానికి కమిషన్ సమగ్ర నివేదిక సమర్పిస్తుందని తెలిపారు.అంతకుముందు ఏకసభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ ను రోడ్లు-భవనాల శాఖ అతిథి గృహం వద్ద కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు,అదనపు కలెక్టర్ అంకిత్, ట్రైనీ కలెక్టర్ సంకేత్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్,నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల డీ.ఎస్.సీ.డీ.ఓ లు నిర్మల,రజిత తదితరులు స్వాగతం పలికారు. ఏకసభ్య కమిషన్ డాక్టర్ షమీమ్ అక్తర్ వెంట రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి సంస్థ అదనపు సంచాలకులు శ్రీధర్,కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

## వర్గీకరణతోనే సమన్యాయం..



**కబురు న్యూస్,బోధన్ జనవరి 02..**

ఉప కులాల ఉప వర్గీకరణపై ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో బహిరంగ విచారణ సందర్భంగా జస్టిస్ షామీమ్ అక్తర్ తెలంగాణ రాష్ట్ర హైకోర్టు మాజీ జడ్జిని గురువారం బోధన్ మోచి కుల సంఘం అధ్యక్షులు సింది విజయ్, ప్రధాన కార్యాదర్శి కొండ్లెపు ప్రవీణ్ లు కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఎస్సీ వర్గీకరణతోనే సమన్యాయం చేకూరుతుందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని ఈ సందర్భంగా వారు కోరారు.

## రోడ్డు భద్రత మాసోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించిన కలెక్టర్

**కబురు న్యూస్,నిజామాబాద్ కలెక్టరేట్, జనవరి 02 :**




జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకుని జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన కరపత్రాలు, ఫ్లెక్సీలను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు గురువారం తన చాంబర్ లో ఆవిష్కరించారు. రోడ్డు ప్రమాదాలను నిలువరించేందుకు వీలుగా ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా చర్యలు పాటించేలా ప్రజల్లో అవగాహన పెంపొందించాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో కరపత్రాలు, ఫ్లెక్సీల ద్వారా విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి ఉమామహేశ్వర్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతికి వస్తున్నాం ప్రీ రిలీజ్ వేడుకలకు అనుమతి ఇవ్వాలి

**కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్,జనవరి 02 :**



ప్రముఖ నిర్మాత,ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు నిర్మిస్తున్న సంక్రాంతికి వస్తున్నాం సినిమా ప్రీ రిలీజ్ వేడుకలు నిర్వహించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి.ప్రీ రిలీజ్ ఫంక్షన్ పర్మిషన్ కోసం నిజామాబాద్ అదనపు పోలీస్ కమిషనర్ (అడ్మిన్) జీ.బస్వారెడ్డిని కలిసారు.ఈనెల 6న నిజామాబాద్ పాత కలెక్టరేట్ గ్రౌండ్ లో నిర్వహించనున్న ఫంక్షన్ కి బారి బందోబస్తు చేయాలని నిర్మాత తరపున శేఖర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు వెల్మల్ గోపి,రవీందర్ రెడ్డి,నవీద్ భూపేందర్ తదితరులు ఉన్నారు.

# ముప్కాల్ లో ఎస్సీ కాలనీని సందర్శించిన ఏకసభ్య కమిషన్

**కబురు న్యూస్,నిజామాబాద్, జనవరి 02 :**




ఎస్సీ ఉపవర్గీకరణపై వివరణాత్మక అధ్యయనం కోసం బహిరంగ విచారణకు విచ్చేసిన రాష్ట్ర హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ షమీమ్ అక్తర్ నేతృత్వంలోని ఏకసభ్య కమిషన్ గురువారం సాయంత్రం ముప్కాల్ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీని సందర్శించారు. స్థానికులను కలిసి వారి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఎంతమంది ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్నారు.ఇతర రంగాలలో ఎంతమంది ఉపాధి పొందుతున్నారు, గల్ఫ్ దేశాలకు వలస వెళ్లిన వారి కుటుంబాల ఆర్థిక పరిస్థితి ఎలా ఉంది, విదేశాలలో ఉన్నత విద్య కోసం ఓవర్సీస్ పథకం ద్వారా ఎవరైనా లబ్ది పొందారా,ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తిస్తున్న కుటుంబాలు ఎన్ని, బీడీ కార్మికులకు పెన్షన్ అందుతోందా తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు.షెడ్యూల్డ్ కులానికి చెందిన వివిధ వర్గాల వారి ఆర్థిక, సామాజిక స్థితిగతులను పరిశీలించి,ప్రభుత్వానికి సమర్పించే నివేదికలో అన్ని అంశాలను పొందుపరుస్తామని ఏకసభ్య కమిషన్ జస్టిస్ షమీమ్ అక్తర్ తెలిపారు.ఆయన వెంట షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి సంస్థ అదనపు సంచాలకులు శ్రీధర్,ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్,డీ.ఎస్.సీ.డీ.ఓ నిర్మల తదితరులు ఉన్నారు.

# ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ జనాభా నిష్పత్తి ప్రకారం జరగాలి

**– ఏకసభ్య కమిషన్ చైర్మన్ డా.షమిమ్ అక్తర్ కి ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీ వినతి...**

**కబురు న్యూస్,నిజామాబాద్ కలెక్టరేట్,జనవరి 02 :**



2011 జనాభా లెక్కల ప్రకారమే ఎవరి జనాభా ఎంతో వారి వాటాగా వర్గీకరించాలని ఎమ్మార్పీఎస్నిజామాబాద్ జిల్లా అర్బన్ అధ్యక్షులు పెద్దిగారి మహేష్ మాదిగ కలిసి విజ్ఞప్తి చేశారు. గురువారం ఏక సభ్య కమిషన్ చైర్మన్ డాక్టర్ షమీం అక్తర్ ని మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఏకసభ్య కమిషన్ చైర్మన్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. గత 75 ఏళ్ల నుంచి మాదిగలకు చదువుతున్న అన్యాయం గురించి కమిషన్ కు వివరించారు. ఉమ్మడి రిజర్వేషన్ల ద్వారా మాదిగ మాదిగ ఉపకులాలకు అలాగే మాల ఉపకులాలకు కూడా అన్యాయం జరుగుతుందన్నారు. 1994లో ఎంఆర్పీఎస్ ఏర్పడినప్పటి నుండి మాదిగ హక్కుల కోసం,మాదిగ ఉపకులాల హక్కుల కోసం నిరంతరం మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగలు 30 ఏళ్లుగా పోరాటం చేస్తున్నారన్నారు. ఇందులో 2000 - 2004 మధ్యలో ఏబిసిడి వర్గీకరణ రావడం ద్వారా మాదిగలకు మాదిగ ఉపకులాలకు ఎన్నో అవకాశాలు విద్యా ఉద్యోగ రంగాల్లో రావడం జరిగిందన్నారు. వినతి పత్రం సమర్పించిన వారిలో టౌన్ ఉపాధ్యక్షులు శివ మాదిగ, మధు మాదిగ, రాకేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు,ఎం ఎస్ పి నాయకులు,ఎమ్మెస్ ఎఫ్ నాయకులు,ఎంఎంఎస్ నాయకులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సరంలో జిల్లాను ముందంజలో నిలుపుదాం

- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు...
- జిల్లా పాలనాధికారికి న్యూ ఇయర్ విషెస్ వెల్లువలు...

కబురు న్యూస్,నిజామాబాద్, జనవరి 02 :

నూతన సంవత్సరంలో నిజామాబాద్ జిల్లా మరింత ప్రగతి సాధించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆకాంక్షించారు.అన్ని రంగాల్లో జిల్లాను ముందంజలో నిలిపేందుకు అందరూ సహకరించాలని కోరారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కలెక్టర్ చాంబర్ లో గురువారం వివిధ శాఖల అధికారులు,ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు,వివిధ సంఘాల బాధ్యులు,స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు జిల్లా పాలనాధికారిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.తాహెర్ బిన్ హందాన్ నేతృత్వంలో ఆఫీసర్స్ క్లబ్ కార్యవర్గం,రెడ్ క్రాస్ సొసైటీ,ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు,బ్రహ్మకుమారీలు తదితరులు కలెక్టర్ ను కలిసి న్యూ ఇయర్ గ్రీటింగ్స్ తెలియజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లా ప్రజలందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు ప్రకటించారు.ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలు,అష్టైశ్వర్యాలతో



విలసిల్లాలని,అనుకున్న కార్యక్రమాలన్నీ విజయవంతం కావాలని, పంటలు సమృద్ధిగా పండి రైతులు సుఖ సంతోషాలతో ఉండాలని మనసారా కోరుకుంటున్నానని అన్నారు.ప్రభుత్వ సంక్షేమాభివృద్ధి పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, జిల్లాను మరింత సుసంపన్నం చేసేందుకు కలిసికట్టుగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

## విద్యార్థుల కోసం దుప్పట్లు, నోట్ బుక్కులు అందజేత

కాగా,నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసేందుకు వచ్చిన అధికార,అనధికార ప్రముఖులు,వివిధ సంఘాల వారు అందించిన దుప్పట్లు,నోట్ బుక్కులు,ఎగ్జామ్ ప్యాడ్లు,పెన్నులను





స్వీకరించిన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు,వాటిని సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు అందజేస్తామని అన్నారు.పూల బొకేలు,శాలువాలకు బదులుగా పేద



విద్యార్థులకు అందించేందుకు వీలుగా బ్లాంకెట్లు,నోట్ బుక్కులు తేవాలని కలెక్టర్ చేసిన విజ్ఞప్తికి విశేష స్పందన లభించింది.పాలనాధికారిని కలిసేందుకు వచ్చిన వారందరు పెద్ద ఎత్తున దుప్పట్లు,నోట్ బుక్కులు తీసుకురాగా,కలెక్టర్ వాటిని వసతి గృహాల విద్యార్థులకు పంపిణీ చేయాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు.నూతన సంవత్సరం సందర్భంగా విద్యార్థులకు తోడ్పాటును అందించిన వారందరికీ జిల్లా యంత్రాంగం తరపున కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు.కలెక్టర్ తీసుకున్న ఈ నిర్ణయం వల్ల వసతి గృహాల విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని,ప్రస్తుత చలికాలం బారి నుండి రక్షణ పొందేందుకు దుప్పట్లు ఉపయుక్తంగా నిలుస్తాయని పలువురు హర్షం వెలిబుచ్చారు.

# మాజీ సర్పంచ్ రామారావు మరణం బాధాకరం...

- భౌతిక కాయాన్ని సందర్శించి, అంత్యక్రియలో పాల్గొన్న నేతలు..
- రైతు, ప్రజా సంఘాల జాతీయ అధ్యక్షుడు రామారావు..

కబురు న్యూస్, శంకరపట్నం జనవరి 2

రామారావు మృతి చాలా బాధాకరమని నాయకులు మృతి సమాచారం తెలుసుకొని మృతదేహాన్ని సందర్శించి, మృతి గల కారణాలు అడిగి తెలుసుకుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి, అంత్యక్రియలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా రైతు ప్రజా సంఘాల జాతీయ అధ్యక్షులు రామారావు మాట్లాడారు.

కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలంలోని



వన్నారం గ్రామ పంచాయతి మాజీ సర్పంచ్ పోలాడి రామారావు మరణం బాధాకరమని, 78 సంవత్సరాల రామారావు ప్రజాసేవలో 1980 నుండి నేటి వరకు ప్రజలకు సేవలందించారని, రామారావు సేవలను కొనియాడి, ఆయన కుటుంబానికి ఆ భగవంతుడు మనోధైర్యాన్ని కల్పించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు, సుడా మాజీ చైర్మన్ జీ.వి రామకృష్ణారావు, మాజీ ఎం ఎల్ సి నారాదాసు లక్ష్మణ్ రావు . మండల బీ ఆర్ ఎస్ అధ్యక్షుడు తాళ్ళపల్లి శేఖర్ గౌడ్, శంకర పట్నం మండల అధ్యక్షుడు గంట మహిపాల్, పోలాడిరామారావు , గ్రామ మాజీ సర్పంచ్ లు బాకారపు శ్రీనివాస్, మద్దెల లక్మయ్య, మాజీ ఎంపీటీసీలు తాళ్లపల్లి రాములు, గంగుల రవి, ఆకుల నర్సింగా రావు, బండ సంపత్ రెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందూర్ మదర్ హుడ్ హాస్పిటల్ క్యాలెండర్ ఆవిష్కరించిన డిఎంహెచ్ఓ



కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్,జనవరి 02 :

ఇందూర్ మదర్ హుడ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నూతన సంవత్సరం క్యాలెండర్ ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజశ్రీ తన కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,పేద ప్రజలకు తక్కువ ఖర్చులో మంచి సర్వీస్ ఇవ్వాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు.ఇటీవలే తలసిమియ పేషెంట్ల కొరకు రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్యశాఖ పాలన అధికారి చందర్, ఇందూర్ మదర్ హుడ్ హాస్పిటల్ స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ కరిపే తేజస్వి, వైద్యురాలు కే శివాని, మేనేజింగ్ డైరెక్టర్ అక్షయ్ కుమార్, జిల్లా బీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కరిపే రవీందర్ పాల్గొన్నారు.

# జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆకస్మిక తనిఖీ

కబురు న్యూస్, జమ్మికుంట జనవరి 2

డిప్యూటీ డి ఎం హెచ్వో డాక్టర్ చందు జమ్మికుంట పట్టణంలోని ప్రైవేట్ ఆస్పత్రులను (రిషిక పిల్లల హాస్పిటల్, వనిత స్కిన్ క్లినిక్) ఆకస్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని వార్డులను ఫార్మసీ రూములను తనిఖీ జరిపి ఆసుపత్రుల్లో అందుతున్న సేవలు గురించి ఆరా తీశారు. రోగులకు సరైన సౌకర్యాలు కల్పించాలని వారికి ఎటువంటి గురి చేయకుండా ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించకూడ, నిబంధనలకు లోబడి వైద్యం అందించాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే చట్ట ప్రకారం చర్యలు



తీసుకోవడం జరుగుతుందని ఆసుపత్రి ప్రతినిధులను హెచ్చరించారు. అనంతరం ధర్మారంలోని పల్లె దవాఖానను తనిఖీ చేశారు. వార్డులో నిర్వహిస్తున్న టీబీ నిక్షయ్ శివిర్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. టిబి నిక్షయ్ శివిర్ కార్యక్రమాలు తప్పనిసరిగా చేయాలని వైద్య సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.సమయపాలన పాటించాలని విధుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని ఒకవేళ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ విజయ్ కుమార్,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్యాం నాయక్,డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, సూపర్వైజర్ అరుణ, టిబి సూపర్వైజర్ దేవేందర్ రెడ్డి,ల్యాబ్ సూపర్వైజర్ చదువు కిరణ్, ఏఎన్ఎం కవిత తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన





కబురు న్యూస్,ఆర్మూర్ టౌన్,జనవరి 02 :

ఆర్మూర్ పట్టణంలో నారాయణ స్కూల్ లో విద్యార్థులకు ఫైర్ శాఖ అధికారులు విద్యార్థులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఫైర్ ఆఫీసర్ మధుసూదన్ రెడ్డి అగ్ని ప్రమాదాలు ఎలా అదుపు చేయాలో విద్యార్థులతో చేసి చూపించారు. తగిన జాగ్రత్తలు పాటించాలని విద్యార్థులకు పలు సలహాలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర నారాయణ పాఠశాల జీఎంగోపాల్ రెడ్డి , డీజీఎం రమణ రెడ్డి,నిజామాబాద్ జోన్ ఏజీఎం శివాజీ లు మాట్లాడుతూ విద్యార్థులు అగ్ని ప్రమాదాల పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రజని కుమారి,ఏవో నవీన్,డిన్ సందీప్,రాజేశ్వర్, విద్యార్థులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు లబ్ధిదారులకు మంత్రి క్యాంప్ కార్యాలయంలో చెక్కులు అందజేత

కబురు న్యూస్, రామగిరి జనవరి 2.

తెలంగాణ రాష్ట్ర ఐట & పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మంథని నియోజకవర్గంలోని 443 చెక్కుల గాను సీఎంఆర్ఎఫ్ 288 కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ 155 చెక్కులు మంథని మండలం/టౌన్ కళ్యాణ లక్ష్మి (53), రామగిరి మండలం కల్యాణ లక్ష్మి (38), ముత్తారం మండలం కల్యాణ లక్ష్మి (64), లబ్ధిదారులకు, మంథని నియోజకవర్గంలోని సీఎంఆర్ఎఫ్ చెక్కులు కాటారం మండలం (20), మహ ముత్తారం మండలం (11), మహదేవ్ పూర్ మండలం (11),మలహార్ రావు మండలం (40), పలిమెల మండలం (1), మంథని మండలం (75), ముత్తారం మండలం (33), రామగిరి మండలం (36), కమాన్పూర్ మండలం (30), పాలకుర్తి మండలం(4), ఇతర మండలాలు (30) సీఎంఆర్ చెక్కులను మంజూరు చేపించిన మంత్రి శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గంలోని పలు ఆస్పత్రిలలో అనారోగ్యంతో చికిత్స పొంది సహాయం కొరకు మంత్రి క్యాంప్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్న వారికి ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వీరికి ప్రభుత్వం నుండి సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేపించారు పై చెక్కులను మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు వారి ప్రభుత్వ వ్యక్తిగత సహాయకులు ఆకుల చంద్రశేఖర్ వారికి మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఈ చెక్కులు అందజేశారు. లబ్ధిదారులు మంత్రికి కృతజ్ఞతలు

# 6వ డివిజన్ సప్తగిరి కాలనీ ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తాం..

**-వర్షాకాలం సమస్యలను అధిగమిస్తాం**
**-రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్**

కబురు న్యూస్, రామగుండం జనవరి, 02:



రామగుండం కార్పొరేషన్ 6వ డివిజన్ గోదావరిఖని సప్తగిరి కాలనీ లో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ కార్పొరేషన్ ఇన్చార్జ్ కమిషనర్, అదనపు కలెక్టర్ అరుణశ్రీ తో కలిసి పలు అభివృద్ధి పనులకు గురువారం శంకుస్థాపన చేశారు సప్తగిరి కాలనీలో కోటి 20 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులు అదేవిధంగా ఒక కోటి 30 లక్షలతో ఓపెన్ డ్రైనేజీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి వర్షాకాలంలో తీవ్రమైన వానలు వస్తే ఈ ప్రాంతంలోని ప్రజలు అనేక ఇబ్బందులు పడేవారని అన్నారు అయితే ఈ సారి వర్షాలు పడ్డ అలాంటి సమస్యలు తలెత్తకుండా పూర్తిస్థాయిలో అభివృద్ధి పనులు చేపట్టి ఇబ్బందులు లేకుండా చేస్తామన్నారు. డివిజన్ లో కనీస సదుపాయాలు రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్, మంచినీటి అన్ని రకాల అభివృద్ధి పనులు చేస్తామని హామీ ఇచ్చారు. వర్షాకాలంలో వచ్చే సమస్యలను ఈమారు అధిగమిస్తామని ప్రజలకు ధైర్యం చెప్పారు. అక్కడి ప్రజలను ఆత్మీయంగా కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా పాలన కొనసాగిస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, స్థానిక మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సూచనలు, సలహాలతో ఈ ప్రాంతాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధిలోకి తీసుకువస్తామని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందించడంలో పూర్తి పారదర్శకంగా వ్యవహరిస్తామన్నారు. ఎలాంటి అవినీతికి తావు లేకుండా సంక్షేమ ఫలాలను ప్రజలకు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. కోట్లాది రూపాయల నిధులు తెప్పించి ఈ ప్రాంతాన్ని సుందరీకరణగా చేస్తామని అన్నారు. ఎమ్మెల్యే వెంట మాజీ కార్పొరేటర్, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, స్థానిక ప్రజలు ఉన్నారు.

# పెండింగ్ డి.ఎ లను ప్రభుత్వం ప్రకటించాలి





**- తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్**

కబురు న్యూస్, న్యూస్ కోరుట్ల::
రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన పెండింగ్ డి.ఎ లను వెంటనే ప్రకటించాలని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ అసోసియేట్ ప్రెసిడెంట్ రావికంటి పవన్ కుమార్ స్టేట్ అడిషనల్ జనరల్ సెక్రెటరీ గంగుల రణధీర్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 2025 జనవరి వరకు ఉద్యోగ, ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం ఐదు డి.ఎ లను బాకీ పడిందని, వీటిని తక్షణం చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని టిఆర్టిఎఫ్ నాయకులు కోరారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటయి సంవత్సరం పూర్తయినా కూడా ఇంతవరకు డి.ఎ ల ప్రకటనపై మౌనం వహించడం సరికాదని, రాష్ట్రంలోని లక్షలాదిమంది ఉద్యోగ ఉపాధ్యాయులు పెండింగ్ డి.ఎ ల కోసం ఎదురుచూస్తున్నారని వారు లు అన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా వెంటనే పెండింగ్ డీ.ఏ లను మంజూరు చేయాలని టిఆర్టిఎఫ్ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో టిఆర్టిఎఫ్ జగిత్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తుంగూరి సురేష్, గుర్రం శ్రీనివాస్ గౌడ్, విజయానందరావు, తూడూరి సతీష్ గౌడ్, కోరుట్ల రాజ్ కుమార్, మంచి కట్ల లక్ష్మీకాంతం, సిరాజ్,సమియొద్దీన్, జి భుమేశ్వర్ పాల్గొన్నారు.

# ఘనంగా వాగ్దేవి హంగామా

కబురు న్యూస్, న్యూస్ కరీంనగర్, జనవరి, 1




వాగ్దేవి వనితా క్లబ్ కరీంనగర్ ఆధ్వర్యంలో భగత్ నగర్ లోని భగవతి పాఠశాలలో వాగ్దేవి హంగామా పేరుతో జరిగిన ప్రత్యేక కార్యక్రమం అందరినీ అలరించింది. ఈ కార్యక్రమానికి అతిథులుగా జిల్లా గవర్నర్ జంధ్యం మాధవి, ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఆవునురి శివ లీల, మునిపల్లి ఫనిత , చకిలం స్వప్న తదితరులు హాజరయ్యారు. క్లబ్ అధ్యక్షురాలు మాడిశెట్టి ఉమాదేవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం తొలుత జ్యోతి ప్రజ్వలతో ప్రారంభమైంది. ఈ సందర్భంగా గవర్నర్ జంధ్యం మాధవి మాట్లాడుతూ తక్కువ కాలంలో వాగ్దేవి క్లబ్ 80 పైగా కార్యక్రమాలు నిర్వహించి అందరి ప్రశంసలు పొందింది అని కొనియాడారు. క్లబ్ అధ్యక్షురాలు మాడిశెట్టి ఉమాదేవి మాట్లాడుతూ ప్రస్తుత కార్యవర్గం ఆధ్వర్యంలో అందరి సహకారంతో చేసిన కార్యక్రమాలు విజయవంతమయ్యాయని తెలిపారు. ఇందులో క్లబ్ సభ్యులందరికీ ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఆర్కెస్ట్రా అందరినీ అలరించింది. సంఘం రాధాకృష్ణ శిష్య బృందం చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి సౌజన్యం సమకూర్చిన రాఘవేంద్ర హాస్పిటల్ నిర్వాహకుడు డాక్టర్ శరత్ ను క్లబ్ సభ్యులందరూ ఘనంగా సన్మానించారు. కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకొని క్లబ్ సభ్యులందరూ ఆనందంగా నృత్యాలు చేశారు క్లబ్బు వైస్ ప్రెసిడెంట్ విశాల, క్లబ్ జాయింట్ సెక్రటరీ హరిని, రాజమణి, రూపశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హెూంగార్డును సన్మానించిన మెట్పల్లి డి.ఎస్.పి.



కబురు న్యూస్, మెట్ పల్లి, జనవరి 2.
జగిత్యాల జిల్లా మెట్పల్లి సర్కిల్ పరిధిలోని ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న హెూంగార్డులను గురువారం మెట్పల్లి డి.ఎస్.పి రాములు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్లో గత ఏడు సంవత్సరాలుగా హెూంగార్డుగా విధులు నిర్వహించి జనవరి 1న పదవీ విరమణ పొందిన హెూంగార్డు అంతయ్య సేవలు మరువలేనివని ఈ సందర్భంగా డి.ఎస్.పి రాములు అన్నారు. డి ఎస్పీ రాములు చేతుల మీదుగా అంతయ్యను శాలువాతో సత్కరించి మెమొంటో అందజేశారు. ఈ సమావేశం లో మెట్పల్లి డి.ఎస్.పి రాములు, మెట్టుపల్లి సీఐ నీ రాంజన్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎస్సై అనిల్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వృత్తిలో నిబద్ధత,నైపుణ్యం ఉన్నత శిఖరాలకు చేర్చుతుంది.

**- ఇంటలిజెన్స్ జగిత్యాల జోనల్ ఇన్స్పెక్టర్ రాజేందర్**
**- ఉత్తమ సేవా పతకానికి ఎంపికైన హెడ్ కానిస్టేబుల్ గంగాధర్ కు సన్మానం.**

కబురు న్యూస్, న్యూస్ జగిత్యాల జనవరి 2



వృత్తిలో అంకితభావం, క్రమశిక్షణతో పనిచేస్తే వారికీ ఆ శాఖలో తగిన గుర్తింపు లభిస్తుందని ఇంటలిజెన్స్ జగిత్యాల జోనల్ ఇన్స్పెక్టర్ బాణాల.రాజేందర్ అన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వంచే ఉత్తమ సేవా పతకానికి ఎంపికైన ఇంటలిజెన్స్ హెడ్ కానిస్టేబుల్ వావిలాల గంగాధర్ ను గురువారం జిల్లా ఇంటలిజెన్స్ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఇంటలిజెన్స్ జోనల్ సీఐ బి.రాజేందర్ మాట్లాడుతూ విధినిర్వహణ, సమాచారాన్ని సేకరించడంలో హెడ్ కానిస్టేబుల్ గంగాధర్ చురుకుగా వ్యవహరిస్తూ వృత్తి ధర్మాన్ని నిర్వర్తిస్తున్న గంగాధర్ మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఇంటలిజెన్స్ ఎస్సై వెంకటయ్య తోపాటు జిల్లాలో పనిచేస్తున్న సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేయి ప్రదేశాలు.

కబురు న్యూస్, మెట్ పల్లి, జనవరి 2.
మెట్ పల్లి పట్టణంలోని పలు వార్డులలో అభివృద్ధి పనుల దృశ్య, లైన్ లో కొమ్మలు కొట్టడం దృష్ట్యా శుక్రవారం నాడు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మెట్పల్లి టౌన్ రెండు ఏఈ రవి గురువారం రణం ప్రతినిధితో అన్నారు. పట్టణంలో శుక్రవారం ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని రవి అన్నాడు. పట్టణంలోని క్లబ్, కళానగర్, దోబి ఘాట్, సుల్తాన్ పుర, రామ్ నగర్, ఆదర్శనగర్, పోలీస్ స్టేషన్, సంగం హాస్పిటల్ , ప్రియదర్శిని కాలనీ, డీసీఎంఎస్, న్యూ బస్టాండ్, కేడిసిసి బ్యాంక్, హెచ్ పి పెట్రోల్ బంక్ మొదలగు ఏరియాలో పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని తెలిపారు. ప్రజలు సహకరించగలరని కోరారు.

# దొంగతుర్తి గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేయాలి

కబురు న్యూస్, ధర్మారం జనవరి 02:




పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని దొంగతుర్తి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని పలువురు కోరుచున్నారు. ఈ సందర్భంగా దొంగతుర్తి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలో గ్రామస్తుల తో పాటు చుట్టు ప్రక్కల గ్రామస్థులతో సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం దొంగతుర్తి మండల సాధన సమితి లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ : దొంగతుర్తి గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేయడానికి అన్ని సౌకర్యాలు ఉన్నాయని,దొంగతుర్తి మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తే చుట్టుపక్కల ఉన్న గ్రామాలకు కూడా ఎంతో సులభంగా ఉంటుందని పలువురు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో దొంగతుర్తి గ్రామస్తుల తో పాటు చుట్టూ ప్రక్కల గ్రామాలకు చెందిన వారు పాల్గొన్నారు.

# రైతు కూలీలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాకూర్..

కబురు న్యూస్,రామగుండం జనవరి, 02:



పాలకుర్తి మండలంలోని తక్కలపల్లి, కొత్తపల్లి, కుక్కలాగూడూర్ గ్రామాల్లోని వరి పొలంలో నాట్లు వేస్తున్న రైతు కూలీలని కలుస్తూ వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ నూతన సంవత్సరంలో వారికి ఆ దేవుని ఆశీస్సులు ఉండి సుఖ సంతోషాలతో ఉండాలని ఏదైనా సమస్య ఉంటే ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ దృష్టికి తీసుకురావాలని కోరుకోవడం జరిగింది.




# థియేటర్ అనుభూతి ఎప్పటికీ పదిలమే : ప్రియాంక చోప్రా

కబురు సినిమా జనవరి 2:
బాలీవుడ్‌తో పాటు హాలీవుడ్‌లోనూ ప్రేక్షకులను అలరిస్తున్నారు ప్రియాంక చోప్రా. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఓటీటీలు వచ్చినప్పటికీ థియేటర్‌లకు ఆదరణ ఎప్పుడూ ఉంటుందన్నారు. ఓటీటీ వర్సెస్‌ను థియేటర్ చర్చలో ప్రియాంక పాల్గొన్నారు."ఓటీటీలు, థియేటర్‌లు రెండూ ప్రేక్షకులకు వినోదాన్ని పంచుతున్నాయి. ప్రేక్షకులకు 24 గంటలు ఎన్నోవిధాలుగా ఎంటర్‌టైన్‌మెంట్ అందుబాటులో ఉంటోంది. బిగ్ స్క్రీన్‌పై సినిమా చూడడం అనేది ఎప్పుడూ ప్రత్యేకమే. చీకటిగా ఉండే ప్రదేశంలో స్నేహితులు, కుటుంబసభ్యులతో పాటు తెలియని ఎంతో మంది వ్యక్తుల మధ్యలో కూర్చొని చూసే సినిమా అద్భుతమైన అనుభూతిని అందిస్తుంది. అంత పెద్ద స్క్రీన్, ఆ సౌండ్, థియేటర్ వాతావరణం అవి ప్రేక్షకులను మరో ప్రపంచంలోకి తీసుకెళ్తాయి. అందుకే ఓటీటీలు వచ్చినప్పటికీ థియేటర్ అనుభూతి ఎప్పటికీ పదిలంగానే ఉంటుంది. పెరుగుతున్న సాంకేతికత సినిమా పురోగతికి ఉపయోగపడుతోంది. త్రీడీ, ఐమాక్స్‌లలో కొత్త ఆవిష్కరణలు వస్తున్నాయి. ఇవి ప్రేక్షకులకు సినిమాపై ఆసక్తి పెరగడానికి ఉపయోగపడుతున్నాయి" అని చెప్పారు.బాలీవుడ్ నుంచి హాలీవుడ్‌కు వెళ్లిన ప్రియాంక అక్కడ వరుస అవకాశాలు అందుకుంటూ బిజీగా మారారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తాను తిరిగి బాలీవుడ్‌కు రావడానికి ఎంతో ఆసక్తిగా ఉన్నట్లు తెలిపారు. భారతీయ సినిమాలు ఎప్పుడూ తన హృదయానికి దగ్గరగానే ఉంటాయని చెప్పారు. త్వరలోనే ఓ హిందీ సినిమాను ప్రకటించనున్నట్లు వెల్లడించారు. ఇక సిటడెల్ రెండో భాగాన్ని పూర్తి చేసిన ప్రియాంక.. మహేశ్ బాబు – రాజమౌళి ప్రాజెక్ట్‌లో నటించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. దీనిపై అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు.



# వీరమల్లు మాట వినాలి

కబురు సినిమా జనవరి 2:
అగ్ర కథానాయకుడు పవన్‌కల్యాణ్ యోధుడిగా నటిస్తున్న చిత్రం 'హరి హర వీర మల్లు'. నిధి అగర్వాల్ కథానాయిక. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో మొదలైన ఈ సినిమాని, యువ దర్శకుడు జ్యోతికృష్ణ పూర్తి చేస్తున్నారు. ఎ.దయాకర్ రావు నిర్మాత. రెండు భాగాలుగా రానున్న సినిమా ఇది. తొలి భాగం 'హరి హర వీరమల్లు: పార్ట్ -1 స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందులోని 'మాట వినాలి...' అంటూ సాగే పాటని ఈనెల 6న విడుదల చేయనున్నట్టు సినీ వర్గాలు ప్రకటించాయి. కొత్త ఏడాది ఆరంభం సందర్భంగా పాట విడుదల తేదీని ఓ పోస్టర్‌తోపాటుగా ప్రకటించింది చిత్రబృందం. ఈ పాటని పవన్‌కల్యాణ్ స్వయంగా ఆలపించారు. ఎం.ఎం.కీరవాణి స్వరకర్త. బాబీ దేవోల్, అనుపమ్ ఖేర్, నాజర్, రఘుబాబు తదితరులు కీలకపాత్రలు పోషించిన ఈ చిత్రం ఈ ఏడాది మార్చి 28న తెలుగు, తమిళ, మలయాళ, హిందీ, కన్నడ భాషల్లో విడుదల కానుంది



# ఇడ్లీ కొట్టులోకి స్వాగతం

కబురు సినిమా జనవరి 2:
తన ఇడ్లీ కొట్లోకి ప్రేక్షకుల్ని ఆహ్వానించడానికి రంగం సిద్ధం చేసుకుంటున్నారు తమిళ కథానాయకుడు ధనుష్. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తూ.. దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'ఇడ్లీ కడై'(ఇడ్లీ కొట్టు). నిత్యామేనన్ కథానాయిక. నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం ఈ సినిమా ఫస్ట్‌లుక్‌ను "ఇడ్లీ కొట్టు'లోకి స్వాగతం" అనే వ్యాఖ్యతో సామాజిక మాధ్యమాల వేదికగా విడుదల చేసింది చిత్రబృందం. ఇందులో పంచెకట్టులో ఓ చేతిలో కూరగాయల సంచితో సరికొత్త అవతారంలో కనిపిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు ధనుష్. గ్రామీణ నేపథ్యంలో రూపొందుతున్న ఈ చిత్రంలో శాలినీ పాండే, సముద్రఖని, ప్రకాశ్ రాజ్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. డాన్ పిక్చర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రం ఏప్రిల్ 10న విడుదల కానుంది.

# ఇళయరాజా బాణీ... కీరవాణి సాహిత్యం



కబురు సినిమా జనవరి 2:
ఆస్కార్ విజేత ఎం.ఎం..కీరవాణి ఎంత గొప్ప సంగీత దర్శకుడో, అంత మంచి గాయకుడు కూడా. అంతే కాదు... ఆయనలో మంచి రచయిత కూడా ఉన్నారు. అరవైకి పైగా పాటలు రాశారు. తొలిసారి ఆయన అగ్ర సంగీత దర్శకుడు ఇళయరాజా బాణీకి పాట రాశారు. 'షష్టి పూర్తి' సినిమా కోసమే ఈ అరుదైన కలయిక చోటు చేసుకుంది. రూపేశ్ కథానాయకుడిగా నటిస్తూ నిర్మిస్తున్న చిత్రమిది. రాజేంద్రప్రసాద్, అర్చన ప్రధాన పాత్రధారులు. 'లేడీస్ టైలర్'తో సందడి చేసిన ఆ ఇద్దరూ, 38 ఏళ్ల తర్వాత మళ్లీ కలిసి నటించిన చిత్రమిది. రూపేశ్ సరసన ఆకాంక్ష సింగ్ కథానాయికగా నటించారు. పవన్ ప్రభ దర్శకత్వం వహిస్తున్నారు. రూపేశ్ చౌదరి నిర్మాత. ఇళయరాజా స్వరాలు సమకూరుస్తున్నారు. ఈ చిత్రంలోని 'ఏదో ఏ జన్మలోదో...' అంటూ సాగే పాటని త్వరలోనే విడుదల చేయనున్నారు. ఈ పాటనే ఎం.ఎం..కీరవాణి రచించారు. దర్శకుడు మాట్లాడుతూ "సంగీత దర్శకుడు కీరవాణి ఆస్కార్ గెలిచిన తర్వాత రాసిన పాట ఇది. మా సినిమాలోని కొన్ని పాటలకి చైతన్యప్రసాద్ సాహిత్యం అందించారు. ప్రత్యేకమైన ఓ సందర్భంలో వచ్చే ఓ పాటకి కీరవాణి సాహిత్యం అందిస్తే బాగుంటుందని అనిపించి, ఆయన్ని సంప్రదించాం. ఆయన ఒప్పుకుని ఈ పాట రాశారు. ఇళయరాజా బాణీకి, కీరవాణి సాహిత్యం అందించడం, అది మా సినిమాలో పాట కావడం ఎంతో సంతోషంగా ఉంది" అన్నారు. ఇందులో అచ్యుత్‌కుమార్, సంజయ్ స్వరూప్, రాజ్ తిరందాసు, మురళీధర్ గౌడ్ తదితరులు నటించారు.



# ఊరి కోసం... 'గాంధీ తాత చెట్టు'

కబురు సినిమా జనవరి 2:
ప్రముఖ దర్శకుడు సుకుమార్ తనయ సుకృతి వేణి బండ్రెడ్డి ప్రధాన పాత్రధారిగా నటించిన చిత్రం 'గాంధీ తాత చెట్టు'. పద్మావతి మల్లాది దర్శకత్వం వహిస్తున్నారు. సుకుమార్ రైటింగ్స్, గోపీటాకీస్ సంస్థలతో కలిసి మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ ఎర్నేని, యలమంచిలి రవిశంకర్, శేష సింధురావు నిర్మిస్తున్నారు. తబితా సుకుమార్ సమర్పకులు. ఇప్పటికే పలు అంతర్జాతీయ చిత్రోత్సవాల్లో ప్రదర్శితమైన ఈ సినిమాని ఈ నెల 24న విడుదల చేస్తున్నట్టు సినీ వర్గాలు ప్రకటించాయి. దర్శకురాలు మాట్లాడుతూ "గాంధీజీ సిద్ధాంతాల్ని అనుసరిస్తూ ఓ పదమూడేళ్ల అమ్మాయి చుట్టూ తిరిగే కథ ఇది. తన ఊరిని కాపాడుకోవడం కోసం ఆ అమ్మాయి ఏం చేసిందనేది ఇందులో ఆసక్తికరం. తల్లిదండ్రులు తమ పిల్లలకి తప్పనిసరిగా చూపించాల్సిన సినిమా ఇది. హత్తుకునే భావోద్వేగాలతో ప్రతి ఒక్కరినీ అనిర్వచనీయమైన అనుభూతికి గురిచేస్తుంది" అన్నారు. ఆనంద్ చక్రపాణి, రఘురామ్, భాను ప్రకాశ్ తదితరులు నటించారు.

# నటి హేమకు ఊరట



కబురు సినిమా జనవరి 2:
బెంగళూరు రేవ్ పార్టీ కేసుకు సంబంధించి నటి హేమకు ఊరట లభించింది. ఈ కేసుకు సంబంధించిన తదుపరి చర్యలపై కర్ణాటక హైకోర్టు తాత్కాలికంగా స్టే విధించింది. తనపై నమోదు అయిన ఛార్జ్‌షీట్‌ను సవాలు చేస్తూ కొంతకాలం క్రితం హేమ న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. దీనిపై న్యాయస్థానం ఇటీవల విచారణ చేపట్టింది. హేమ నిషేధిత పదార్థాలను తీసుకొన్నట్లు నిర్ధరించడానికి ఎలాంటి ఆధారాలు లేవని ఆమె తరఫు న్యాయవాది కోర్టుకు తెలియజేశారు. వాదోపవాదాలు విన్న న్యాయస్థానం మధ్యంతర స్టే విధించింది. సుమారు నాలుగు వారాల తర్వాత ఈ కేసుపై విచారణ చేపట్టనుంది. అప్పటివరకూ ఈ స్టే కొనసాగుతుందని పేర్కొంది.గతేడాది మే నెలలో బెంగళూరులో జరిగిన రేవ్ పార్టీలో సినీ నటి హేమను అక్కడి పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. అనంతరం బెయిల్‌పై ఆమె విడుదలయ్యారు. ఈ క్రమంలో తాను ఎలాంటి డ్రగ్స్ తీసుకోలేదని హేమ స్పష్టం చేశారు.

Printed & Published and owned by K. Shiva Kumar Goud, Printing at Srinika Printers, Railway Kaman Track, Sony Function Haal Road, Nizamabd.(TS). Editor: K. Shiva Kumar Goud. Registration No. APTEL/1999/00110/, kaburueveningdaily9106@gmail.com